అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 24 ఆగస్టు 2023 పేజీలు : 04

# చంద్రయాన్-3 విజయవంతం శాస్త్రవేత్తల ఘనత

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మిఠాయిలు తినిపిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఆగస్టు 23 ప్రభాతవార్త**

అంత రిక్ష చరిత్రలో చంద్రయాన్-3ని ల్యాండింగ్ విజయవంతం ఘనత ఇస్రో శాస్త్ర వేత్తలకే దక్కుతుందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 ల్యాండ్ అయ్యే సన్నివేశాన్ని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తన నివాసంలో బుధవారం వీక్షించారు. చంద్రయాన్-3 విజయవంతం పురస్కరించుకుని ఎమ్మెల్యే తన నివాసం వద్ద వైసీపీ నేతలు కేక్ కట్ చేసి జయహో భారత్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని వైసీపీ నేతలకు కేక్ తినిపిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతరిక్ష చరిత్రలో భారత్ సరికొత్త అధ్యాయం లిఖించిందన్నారు. చంద్రుడు దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంగా భారతదేశం నిలవడం మనమంతా గర్వించ దగ్గ విషయం న్నారు. ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఇస్రో శాస్త్ర వేత్తలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్‌గౌస్‌బేగ్, వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జెసి ఎస్ కన్వీనర్లు చింతకుంట మధు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు, వైసీపీ నేతలు నిహార్‌రెడ్డి, జావిద్, రాధకృష్ణ, దామోదర్‌రెడ్డి, రవి, ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన ఐసిడిఎస్ అధికారులు

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి:**

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను నాణ్యంగా అందించిన, వారి పనితీరు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరం నందు అంగన్‌వాడీకేంద్రాల పనితీరుపై ఐసిడిఎస్ అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ, పిల్లల పేరుగుదల, బరువు తక్కువగా ఉన్న పిల్లల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, జిల్లాలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టుల ద్వారా 2824 అంగన్‌వాడీ కేంద్రాలు, 0-5 సంవత్సరాల పిల్లల 3993 మంది దాకాఉన్నారని గణాంక వివరాలను కలెక్టర్ తెలియజేశారు. తాను కూడా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తానని, పథకాల అమలు, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. 15 రోజుల్లో పోషకాహార పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలని, ఇప్పటి వరకు ఆన్‌లైన్ యాప్ ద్వారా 96,856 మంది పిల్లలకు బరువు తీసినట్లు నమోదు చేశారని, అందులో 78981 మంది పిల్లలకు బరువు పెరుగుదల వివరాలు కాగా, మిగతా 2,749 మంది పిల్లలు తక్కువ బరువుతో పాటు5,310 మంది పిల్లలు స్టంటెడ్‌గా ఉన్నటుల తెలియవచ్చిందన్నారు. ఈ అంశంకు సంబంధించి కలెక్టర్ అడిగి ప్రశ్నలు అంసపూర్తగా సమాధానాలు ఇవ్వడంతో వారిని మందలించారు. విధుల్లో నిర్లక్ష్యం, నివేదికల సమర్పణలో బాధ్యతా రాహిత్యం ప్రదర్శించిన పెనుకొండ, హిందూపురం, ఓడిసి సిడిపిఓలతో పాటు సమావేశానికి గైర్హాజరైన బత్తలపల్లి సిడిపిఓపై కూడా క్రమశిక్షణ చర్యలు తసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతి నెల ఐసిడిఎస్ పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## 25వ తేదీలోపు వంద శాతం

# ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

- ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 18 ప్రభాతవార్త**

స్పెషల్ సమ్మర్ రివిజన్-2024లో భాగంగా ఈ నెల 25వతేదీలోపు వంద శాతం తప్పనిసరిగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి స్పెషల్ రివిజన్-2024కి సంబంధించి ఇంటింటి సర్వే వివిధ అంశాలపై ఈఆర్‌ఒలు, ఎఆర్‌ఒలు, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్‌లు, బూత్ లెవల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మర్ రివిజన్ 2024లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 98.8 శాతం ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల్లోగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అత్యంత అప్రమత్తంగా వుంటూ ఎన్నికల కమీషన్ నుండి ఏ సూచనలు వచ్చినా బిఎల్‌ఒలకు తెలియచేయాలన్నారు.

**రీ వెరిఫికేషన్ చేపట్టాలి :**

జిల్లాలో 2022 జనవరి 6 నుండి 2023 ఆగస్టు 9వతేదీ వరకు వచ్చిన డెత్, షిఫ్టింగ్ కేసులు అన్ని రీ వెరిఫికేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2022 జనవరి 6 నుండి 2023 ఆగస్టు 9వతేదీ వరకు జిల్లాలో 96,153 డిలిషన్ క్లయిమ్స్ రావడం జరిగిందని, వాటిని వంద శాతం తిరిగి పరిశీలన చేయాలన్నారు. తొలగింపు కేసుల్లో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఈ నెలాఖరులోపు రీ వెరిఫికేషన్ ప్రక్రియ పకడ్బంధీగా పూర్తి చేయాలన్నారు. ఇందు కోసం స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ నీలమయ్యను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ వరప్రసాద్, గుంతకల్లు నియోజకవర్గానికి డిపిఒ ప్రభాకర్‌రావు, తాడిపత్రి నియోజకవర్గానికి స్పెషల్ స్పెషల్ ఆఫీసర్‌గా డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, శింగనమల నియోజకవర్గానికి డిఎల్‌డిఒ ఓబులమ్మ, అనంతపురం అర్బన్ నియోజవర్గానికి మెప్మా పిడి విజయలక్ష్మి, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి డిల్‌డిఒ శంకర్, రాప్తాడు నియోజకవర్గానికి అనంతపురం మున్సిపల్ కమీషనర్ భాగ్యలక్ష్మిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్‌జైన్, ఆర్డీఒలు మధుసూదన్, నిశాంత్‌రెడ్డి, రవీంద్ర, ఎపిఐఐసి జెడ్‌ఎం వరప్రసాద్, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ డిప్యూటి కలెక్టర్ సుధారాణి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఈఆర్‌ఒ వెంకటేశ్వర్లు, డిపిఒ ప్రభాకర్‌రావు, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఈడిటి దివాకర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘానికి మంజూరైన రుణంలో

# రూ.5 లక్షలు దళారీ ఖాతాలోకి..!

-సంఘం సభ్యులను ఏమార్చి చాకచక్యంగా మళ్లించిన ఆనిమేటర్ భర్త

-ఆలస్యంగా మేలుకొని బ్యాంకు అధికారులను నిలదీసిన సంఘం సభ్యులు

-పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ, బుజ్జగిస్తున్న వైకేపీ అధికారులు

-కుంభకోణంలో కొందరు బ్యాంకు అధికారుల పాత్రపై అనుమానాలు

**ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త**

మహిళా సంఘానికి మంజూరైన రుణంలో ఏకంగా సగం మొత్తాన్ని చాకచక్యంగా దళారి ఖాతాలోకి మళ్లించి కొట్టేయాలని యత్నించాడు వైకేపీ ఆనిమేటర్ భర్త. సంఘం సభ్యులు ఈ విషయాన్ని గ్రహించి బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా అతని బండారం బయట పడింది. దీంతో సంఘం సభ్యులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించగా రంగ ప్రవేశం చేసిన వైకేపీ అధికారులు కేసు లేకుండా సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. బాధిత సంఘం లీడర్లు లీలావతి, రాజేశ్వరి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...

వజ్రకరూరు మండలం గడేహోతూరు గ్రామానికి చెందిన 8 నెలల క్రితం ఏర్పడిన శివగణేష్ సంఘానికి ఉరవకొండ స్టేట్ బ్యాంకులో 10 లక్షల రుణం మంజూరు అయింది. సంఘం లీడర్లు, సభ్యులను మంగళవారం బ్యాంకుకు తీసుకెళ్లిన ఆనిమేటర్ మహాలక్ష్మి భర్త లాలుస్వామి వారితో వాస్తవ విషయం చెప్పకుండా మీ సంఘానికి 5 లక్షల రుణం మంజూరు అయిందని సంతకాలు చేయించి మీ ఖాతాల్లోకి డబ్బు జమ చేయించానని చెప్పి పంపించేశాడు. అయితే బ్యాంకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లో భాగంగా సంఘం సభ్యులకు మీ సంఘానికి 10 లక్షల రూపాయలు రుణం మంజూరు అయిందని మెసేజ్‌లు రావడంతో సభ్యులు అవాక్కయ్యారు. తమకు 5 లక్షలు రుణం మంజూరు అయితే 10 లక్షలు మంజూరు అయిందని మెసేజ్ వచ్చిందని ఆనిమేటర్ భర్తను నిలదీశారు. దీంతో అతను బుకాయించే ప్రయత్నం చేయగా అతన్ని పిలుచుకొని సభ్యులందరూ బుధవారం ఉరవకొండ ఎస్‌బీఐకు వచ్చి అక్కడి అధికారులతో ఆరా తీయగా ఆనిమేటర్ ఏమార్చి తమను మోసం చేసినట్లు బట్టబయలైంది. సంఘానికి మంజూరు అయిన రుణంలో 5 లక్షల రూపాయలను తనకు కావలసిన బ్యాంకువద్ద దళారీగా వ్యవహరించే వ్యక్తి ఖాతాలోకి ఆనిమేటర్ భర్తే జమ చేయించినట్లు వెల్లడైంది. మా సంఘానికి మంజూరైన రుణంలో సగం మొత్తాన్ని మరొక ఖాతాలోకి ఎలా జమ చేస్తారని సంఘం లీడర్లు, సభ్యులు బ్యాంకు అధికారులను ప్రశ్నించగా మీ వెంట వచ్చిన ఆనిమేటర్ భర్త చెప్పినట్లే వేశామని ఏదైనా ఉంటే మీరు మీరు తేల్చుకొండని వారు చెప్పుకొచ్చారు. దీంతో సంఘం సభ్యులు ఆనిమేటర్ భర్తను గట్టిగా నిలదీయగా డబ్బు మళ్లీ మీ ఖాతాల్లోకి వేయిస్తానని గడువు కోరినట్లు సమాచారం. అయితే సంఘం సభ్యులు మాత్రం న్యాయం కోసం ఉరవకొండ పోలీసులను ఆశ్రయించగా విషయం తెలుసుకున్న వైకేపీ వజ్రకరూరు మండల అధికారులు రంగంలోకిదిగి విషయం కేసుల వరకు వెళితే రచ్చ రచ్చ అవుతుందని భావించి సామరస్యంగా సమస్యను పరిష్కరించే పనిలో నిమగ్నమవ్వడం విశేషం. బ్యాంకులోని కొందరు అధికారులతో లావాదేవీలు కుదుర్చుకొనే కొత్త సంఘానికి 10 లక్షలు రుణం మంజూరు చేయించి అందులో సగం మొత్తాన్ని కాజేయాలని వ్యూహం పన్నినట్లు ఆరోపణలున్నాయి. కేవలం 8 నెలల క్రితమే ఏర్పడిన కొత్త సంఘానికి బ్యాంకులో 10 లక్షలు రుణం మంజూరు చేయడం బట్టి చూస్తే ఈ వ్యవహారంలో గూడుపుటాని జరిగినట్లు స్పష్టమౌతోంది. కాగా ఆనిమేటర్ భర్త దళారి ఖాతాలోకి 5 లక్షల రూపాయలను జమ చేయించడం గూర్చి లోతుగా ఆరా తీయగా సదరు దళారీకు ఆనిమేటర్ భర్త బకాయి పడ్డాడని అందుకే ఇంత తతంగం నడిపి చాకచక్యంగా సంఘం సొమ్మును దళారీ ఖాతాకు మళ్లించాడని తెలు స్తోంది. ఆనిమేటర్ స్థానంలో అమె భర్తే అన్ని కార్య కలాపాలు చేస్తుంటే వైకేపీ అధికారులు నోరు మెదపకుండా ప్రోత్సహించడంవల్లే కుంభకోణం జరిగినట్లు స్పష్టమౌతోంది.

# మా అభివృద్ధి అంటే ఏంటో.. రామగిరి వైపు చూడండి

- సుమారు 50 కోట్లతో భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు - కోటి రూపాయలతో పనులు చేపట్టారు.. అవి కూడా ఆదిలోనే నిలిచిపోయాయి

- మిరా మా గురించి మాట్లాడేది.. మేము చేసినవి చూపిస్తున్నా చూడండి - రామగిరి మండలంలో మాజీ మ ంత్రి పరిటాల సునీత సెల్ఫీ ఛాలెంజ్

**రామగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి అంటే ఏంటో.. ఒకసారి రామగిరి వైపు చూడాలంటూ.. వైసీపీ నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఇటీవల రామగిరి మండల వైకాపా నాయకులు రామగిరిలో మేమే అభివృద్ధి చేశ్తామన్నట్టుగా కొందరుమాట్లాడారని సునీత అన్నారు. అసలు 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన భవనాలు ఇతరాత్ర స్థలాల వద్ద ఆమె సెల్ఫీలతో వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. వీటిన్నంటినీ ఒకసారి పరిశీలిస్తే.. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, గిరిజన సంక్షేమ శాఖ యువజన శిక్షణ కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు, ప్రభుత్వ హై స్కూల్ భవనాలు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పాలిటెక్నిక్ విశ్వవిద్యాలయం, బాలకల హాస్టల్, బాలుర హాస్టల్, పరిటాల రవీంద్ర గ్రీన్ ఫీల్డ్ స్టేడియం, గ్రౌండ్, పరిటాల రవీంద్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ భవనాలు, తహశీల్దార్ కార్యాలయ భవనం, ఎంపిడిఒ కార్యాలయ భవనం, పరిటాల హరి మెమోరియల్ లైబ్రరీ, పరిటాల రవీంద్ర కార్మిక భవనం, వ్యవసాయ గోడౌన్లు, సివిల్ సప్లైస్ గోడౌన్లు, పంచాయితీరాజ్ విశ్రాంతి భవనం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, వాటర్‌ప్లాంట్ నిర్మాణం, దేవస్థానం నిరార్మణం, రోడ్లు నిర్మాణం, పోలీస్‌స్టేషన్ భవనాలు, మోడల్ స్కూల్ భవనాలు ఇవన్నీ ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలోనే అది కూడా నేను మంత్రిగా ఉన్నప్పుడు చేసినవేనన్నారు. కనీసం ఇందులో 10 శాతం పనులు మీరు చేశారా అని నిలదేశారు. మీ హయాంలో చేసింది ఏంటంటే.. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం మీరు చేశారా అని నిలదీశారు. మీ హయాంలో చేసింది ఏంటంటే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనపు భవనానికి రెండు సంవత్సరాల క్రితం ఒక కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. అది కూడా పునాదుల్లోనే వదిలేసి పోయారన్నారు. అది వైసీపీ నాలుగున్నరేళ్లలో చేసిన ఘన కార్యం అంటూ సునీత స్పందించారు. పైగా టీడీపీ హయాంలో అభివృద్ధి జరిగితే, వైఎస్ హయాంలో పనులు చేశామని, జగన్ హయాంలో అభివృద్ధి జరుగుతోందని గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ సునీత వ్యాఖ్యానించారు.

సెల్ఫీ ఛాలెంజ్ చూపుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతోంది

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

నూతన సచివాలయంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతప్రతి గ్రామం అభివృద్ధి చెందుతోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామంలో నూతన సచివాలయం భవనాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం రాప్తాడు మండల కేంద్రంలో సచివాలయం-1, సచివాలయం-2 నూతన సచివాలయ భవనాలను ప్రారంభించారు. అలాగే ఎం.చెర్లోపల్లి గ్రామంలో నూతన రైతు భరోసా కేంద్రం, నూతన వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. మరూరు గ్రామంలో నూతన రైతు భరోసా కేంద్రం, నూతన వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల ఇళ్ల వద్దకే పాలన అందిస్తున్నామన్నారు. అభివృద్ధితోపాటు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 98 శాతానికి పైగా కుటుంబాలకు పథకాలు అందాయన్నారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH

ANANTAPURAMU - HINDUPURAMU
URBAN DEVELOPMENT AUTHORITY (AHUDA)

Notification No:- 186/2022/AHUDA dated:23-08-2023

NOTIFICATION

JAGANANNA SMART TOWNSHIP

Anantapuramu-Hindupuramu Urban Development Authority (AHUDA) has taken up development of MIG Layout / Jagananna Smart Township in Sy. Nos: 642-2,642-3, 642-5, 642-6 & 642-7 to an of extent Ac. 11.82 Cents at Gooty Village of Gooty Mandal, Anantapuramu District. Applications for allotment of MIG Plots is invited from the residents of Andhra Pradesh from 19-05-2023 on 11.00 AM onwards. The allotment will be on lottery basis.

The interested persons may apply to the development authority along with initial payment of 10% of the sale price (**per cent @ Rs.2,37,112.00**) of the plot through online website "http://migapdtcp.ap.gov.in". The details of the layout are available in the website.

Contact Details : Mobile Nos: 9502601128,7989644108,
E Mail id: vcahuda@gmail.com

Sd/- Vice Chairperson
AHUDA, Ananthapuramu

02ATP23_02ATP23.qxd 23-08-2023 PM 11:18 Page 1



## అర్హులందరికి సంక్షేమ పథకాలు

-హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక

కార్యక్రమంలో పాల్గొన్న దీపిక

లేపాక్షి, ఆగస్టు 23 ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక పేర్కొన్నారు. బుధవారం లేపాక్షి మండలంలోని కల్లూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వల్ల కలిగిన లబ్దిని వివరించారు. ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులకు సూచించారు. ఏ ప్రభుత్వంలోనైనా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాది రూపాయలు బ్యాంకు ఖాతాల్లో పడ్డాయా అని ప్రజలను అడుగగా గతంలో ఎప్పుడూ మా బ్యాంకు ఖాతాలో డబ్బులు వేసిన ప్రభుత్వాన్ని చూడలేదని మహిళలు పేర్కొన్నారు. పేదలకు సాయం చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని మరోమారు ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహనాయుడు, లేపాక్షి మండల కన్వీనర్ నారాయణస్వామి, కల్లూరు సర్పంచు వసుంధర, మున్సిపల్ కౌన్సిలర్ షాజియా, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపిలు అంజనరెడ్డి, లీలావతి, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ వాలంటీర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

## దీపికా, వేణురెడ్డిలను కలిసిన డిఆర్‌డిఎ ఉద్యోగులు

దీపికావేణుకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఉద్యోగులు

హిందూపురం టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం డిఆర్‌డిఎ వైకెపి ఉద్యోగులకు 23 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన సందర్భంగా బుధవారం హిందూపురం డిఆర్‌డిఎ వైకెపి ఉద్యోగులు నియోజకవర్గం సమన్వయకర్త దీపికా, వేణురెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఆర్‌డిఎ ఉద్యోగులకు 23 శాతం ఫిట్మెంట్ పెంచడం ఎంతో హర్షించతగ్గ విషయమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి నవీన్‌నిశ్చల్ విరాళం

హిందూపురం టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న నవీన్‌నిశ్చల్

హిందూపురం పట్టణంలోని రహమత్ పురం సర్కిల్ మారెమ్మ గుడి వీధికి చెందిన గోవిందు అనే వ్యక్తికి పక్షవాతం సోకింది. దీంతో ఏపి ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ నవీన్ నిశ్చల్ వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలను అందచేశారు. అదేవిదంగా అంబేద్కర్‌నగర్‌కు చెందిన కార్తీక్ అనే విద్యార్థికి 10 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా నవీన్‌నిశ్చల్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

హిందూపురం టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య ఆధ్వర్యంలో పట్టణంలోని కల్లూరు సుబ్బారావు స్వగృహ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిపై అనేక పోరాటాలు, త్యాగాలు చేసి జైలు జీవితం అనుభవించారని తన సొంత ఆస్తులు సైతం ప్రజలకు దానం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆదినారాయణ, లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, బ్రాహ్మణసేవా సంఘం అధ్యక్షులు దేశాయి మురళి, ఎంఆర్‌పిఎస్ నాయకులు నాగార్జునరెడ్డి, చైతన్య గంగిరెడ్డి పాల్గొన్నారు.

## క్రాప్ బుకింగ్‌కు సెప్టెంబర్ 10 చివరి తేది

అగళి, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండలంలో రైతులు వేరుశనగతోపాటు మొక్కజొన్న, మిరప, పత్తి, మల్బరి, ఇలా రకరకాల పంటలను సాగు చేశారని, రైతులు ఏ పటలు సాగు చేస్తే ఆ పంటలకు సాగు చేసే వివరాలను ఆర్‌బికె ఫీల్డ్‌కు వచ్చిన వెంటనే పంటలను చూపించి క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఏఓ శేఖర్‌నాయక్ అన్నారు. క్రాప్ బుకింగ్‌కు వచ్చిన అధికారుల వద్ద రైతులు క్రాప్ బుకింగ్ చేసుకునిరసీదు పొందాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకుటే సాగు చేసిన పంటలు వచ్చిన నష్టాలను అంచనా వేసి రైతులకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ లాంటివి అందుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 10 లోగా రైతులు తాము సాగు చేసి పంటల వివరాలను ఆర్‌బికె అధికారులకు తెలిపి నమోదు చేయించుకోవాలని ఏఓ మరొక్కసారి మండల రైతులకు విజ్ఞప్తి చేశారు.

వర్షం వెనక్కి వెళ్లింది...

## ఉపాధిలోనైనా పనులు కల్పించండి

అగళి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో ఉమ్మడి అనంతపురంజిల్లాలో ప్రధాన పంట వేరుశనగను రైతులు కష్టపడి సాగు చేశారు కానీ వాన మాత్రం వెనక్కి వెళ్లిందని వేసిన విత్తనాలు మొలకెత్తి మొక్కల ధరకు చేరిన అనంతరం గత 30-40 రోజులుగా వాన చుక్క పడక పోవడంతో వేరుశనగ మొక్కలు మాడిపోతున్నాయని, రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని, వేరుశనగ సాగుకు చెట్టిన పెట్టుబడి రైతులకు తిరిగిరాని పరిస్థితి ఏర్పడింది. కావున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం రైతు కూలీలకు ఒక వరం. ఇలాంటి సమయంలోనైనా అడిగిన కూలీలందరికీ పనులు కల్పించాలని మండలంలోని మేధావులు కోరుతున్నారు. మండల సర్వ సభ్య సమావేశంలో అడిగిన వారందరికీ పనులు కల్పిస్తామని ఏపిఓ శివన్న సభలో చెప్పిన వెంటనే సభ అధ్యక్ష స్థానంలో ఉన్న ఎంపిపి రేణుకా కామరాజు అడిగిన వెంటనే పనులు అంటారు కానీ కోడిపల్లి పంచాయితీలో పనులే కనిపించడం లేదని, కూలీల పరిస్థితి ఆ పంచాయితీలో మరీ ఘోరంగా ఉందని అడిగిన వారికి అడిగిన వెంటనే పనులు ఇస్తామంటారు కానీ ఆ పంచాయితీలో ఎందుకు చెక్ పెడుతున్నారని ఆమె సభలో ఘాటుగా ప్రశ్నించారు.

## మద్యం అమ్మకం దారులు రిమాండ్‌కు

అగళి, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తేపల్లి, మధూడి గ్రామానికి చెందిన మద్యం అమ్మకం దారులు ముడపన్న, గోవిందరాజులు అనే ఇద్దరు వ్యక్తులు మద్యం అమ్మతుండగా పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. మండలంలో అక్రమ మద్యం అమ్మకాలు, ఇసుక రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని ఎస్ఐ లావణ్య అన్నారు.

## తాను చదివిన పాఠశాలకు ఆర్థిక సాయం అందించిన గుండుమల

పాఠశాలకు విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం మందలపల్లి ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి తనవంతు సహాయంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రూ.50వేలు ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. తాను ఎనిమిదవ తరగతి నుంచి 10వ తరగతి వరకు మందలపల్లి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయంగా రూ.50వేలు ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిప్పేస్వామి మాట్లాడుతూ.. తాను 8 నుంచి 10 వరకు ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేశానని ఆనాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ విద్యతోనే నేను ఈ స్థాయికి ఎదిగానన్నారు. ప్రతి విద్యార్థి తాను చదివిన పాఠశాలలకు ఏదో విధంగా తోడ్పాటునందించి ఆ పాఠశాల అభివృద్ధికి చేయూత నివ్వాలని తెలిపారు. చదువుకున్న పాఠశాలకు మందపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, రొళ్ల కన్వీనర్ దాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈరన్న, రామకృష్ణ, మందలపల్లి సర్పంచు సన్న మారప్ప, నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిద్రగట్టలో చేయుత పథకం నమోదు నిలిపివేత

- ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నాయకులు

ఎంపిడిఓకు వివరిస్తున్న టీడీపీ నాయకులు దృశ్యం

అమరాపురం,ఆగస్టు 23,ప్రభాతవార్త

మండల పరిధిలో నిద్రగట్ట గ్రామం నందు వైఎస్సార్ చేయుత ద్వారా 45 సంవత్సరాలు నిండిన ప్రభుత్వం అందిచే ఈ పథకం ఆన్‌లైన్ ద్వారా నమోదును సచివాలయ సిబ్బంది కొందరు స్థానిక వైకాపా నాయకుల వత్తిడి మేరకు నిపివేసినట్లు టీడీపీ నాయకులు ఏంపిడిఓ మునిస్వామి దృష్టికి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యవర్గి నరసింహమూర్తి, మండల కర్వీనక్ గణేష్, స్థానిక టీడీపీ నాయకులు లోకేష్,రఘు, మంజునాథ్, ధనుంజయ తదితరుల మాట్లాడుతూ నిద్రగట్ట యందు 19వ తేదిన జరిగిన 4వ వార్డు ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కెంచమ్మ వార్డు మెంబర్‌గా విజయం సాధి ంచడంతో దీన్ని అలసుగా తీసుకోన్న కోందరు వైసీపీ నాయకులు తాము చేప్పిన వారికే చేయుత పథకంలో అన్‌లైన్ నమోదు చేయాలని వత్తిడి చేయడంతో సచివాలయ వెల్ఫర్ అసిస్టేంట్ నమోదు చేయకుండ నిలిపి వేససినట్లు వారు ఎంపిడిఓకు తెలిపారు. దీంతో అర్హులకు అన్యాయం జరుగుతున్నట్లు వారు పేర్కోన్నారు. ఎంపిడిఓ మునిస్వామి వెల్ఫర్ అసిస్టేంట్‌తో పాటు గ్రామ కార్య దర్శిని పిలచి అర్హత కలిగిన వారికి చేయుత ద్వారా లబ్ధి చేకుర్చాలని తెలియజేశారు.

## నవీన్ కుమార్‌ను పరామర్శించిన చిన్నప్పయ్య

రొద్దం,ఆగస్టు 23,ప్రభాతవార్త

నవీన్ కుమార్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

రెండు రోజుల క్రితం నియోజకవర్గంలో ఐటీడీపీ అధ్యక్షుడు నవీన్ కుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం విధితమే ఆత్మహత్య యత్నం చేసుకోని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ అసుపత్రిలో ఉండడంతో విషయం తెలుసుకున్న పెనుకొండ నియోజకవర్గం అధ్యక్షుడు ఈ.చిన్నప్పయ్య నవీన్ కుమార్‌కు ధైర్యం చెప్పి ఇంలాంటి పోరపాటు ఎప్పుడు చేయకూడదని ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకోని వస్తే ఇరువురితో కలసి సమస్య పరిష్కరిస్తామన్నారు. మీకు ఎల్లవేళలా పార్టీ పార్టీ నాయకులు ఎప్పుడు అండగా ఉంటారని ధైర్యంగా ఉండాలన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

మృతిచెందిన వ్యక్తి

అమరాపురం,ఆగస్టు 23,ప్రభాతవార్త

మండల పరిధిలో గౌడనకుంట గ్రామానికి చెందిన శివలింగప్ప (52) అనే వ్యక్తి బావిలో పడి మృతి చెందినట్లు ఏస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెలితే శివలింగప్పకు కళ్ళు కనకపోవడంతో బుధవారం తెల్లవారు జిమున గ్రామ సమీపంలోని పోలం వద్దకు రోడ్డు వెంబడి వెల్తుండగా రోడ్డు పక్కనే ఉన్న ముద్దిరప్ప పోలంలోని బావిలో పడి మృతి చెందినట్లు మృతిని తమ్ముడు శిద్దేశ్వర పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎ ఎస్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసేకోండి

అమరాపురం,ఆగస్టు 23,ప్రభాతవార్త

మండలంలో సచివాలయ పరిధిలో ఆధార్ మోబైల్ కా ్యంప్‌లను నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సవ్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 24న బసవనపల్లి, కె.శివరం, అమరాపురం-2, 25న మద్దనకుంట, తమడేపల్లి-1,2, సచివాలయ పరిధిలో ఆధార్ మోబైల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు సంబందిత సచివాలయ సిబ్బంది,వాలంటీర్ల ద్వారా సమాచారం అందించి ప్రజలకు ఆధార్ సేవలను అందిచాలని ఆయన కోరారు.అమరాపురం సచివాలయం నందు బుధవారం ఆధార్ మోబైల్ సర్వీస్ నిర్వహించడంతో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.



ఆధార్ మోబైల్ సెంటర్ నిర్వహిస్తున్న దృశ్యం

## పగటిపూట విద్యుత్ పగటికలేనా..

గుడిబండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు వ్యవసాయానికి పగటి పూట 9 గంటల విద్యుత్‌ను అందించేలా సంకల్పం నీరుగారిపోతోంది. పగటి పూట పగటి కలగానే మిగిలిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. గుడిబండ మండల పరిధిలోని మద్దనకుంట ఫీడర్‌లో మద్యరాత్రిలో వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల విద్యుత్ ప్రమాదాలు ఎక్కువ సంభవిస్తుండడం, వన్యమృగాలు సంచరిస్తుండడంతో రాత్రిపూట పొలాల్లోకి వెళ్లడానికి రైతులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికితోడు వర్షాలు కూడా లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్‌ను వాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. ఈ సందర్భంగా మద్దనకుంట ఫీడర్లలోని ప్రకాష్, రమేష్, నారాయణప్ప తదితర రైతులు మాట్లాడుతూ.. అసలే వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, కావున నిరంతరాయంగా పగటి పూట విద్యుత్‌ను అందించి రైతులు వన్యమృగాలు, విద్యుత్ ప్రమాదాల భారిన పడకుండా వ్యవసాయం చేసుకునేందుకు సహకరిచాలని విద్యుత్ అధికారులను కోరారు.

# ఆదర్శప్రాయుడు టంగుటూరి ప్రకాశం పంతులు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబంలో పుట్టి సుప్రసిద్ధ స్వాతంత్ర మరయోధుడు, ఆంగ్లేయుల పాలనకు, సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా తన వాక్కును వినిపించి ఆంగ్లేయుల తూటాలకు తన ఛాతిని చూపించిన ధీరోదాత్తుడు టంగుటూరు ప్రకాశం పతులనిఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశం మందిరంలో టంగుటూరు ప్రకాశం పంతులు 152వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, జిల్లా అగ్రిబోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, తదితరులు పాల్గొని టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత విశేషాలు, ఆయన పోరాట పటిమను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికార అధికారిణి నిర్మల జ్యోతి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, హౌసింగ్ పిడి చంద్ర మౌళి, డిఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, జెడి సెరికల్చర్ పద్మావతి, డిఎస్‌డిఓ ఉదయ్‌భాస్కర్, ఎస్ఇపిఆర్ గోపాల్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ రాజా కుల్లాయప్ప, పలువురు వసతి గృహాల సంక్షేమ అధికారులు, డైట్ విద్యార్థులు, వివిధ శాఖల అధికారలు సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులుచిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు

## చంద్రయాన్-3 విజయవంతంపై బిజెపి నాయకులు హర్షం

సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

ముదిగుబ్బ, ఆగస్టు 23 ప్రభాతవార్త

చంద్రయాన్-3 విజయవంతం కావడం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోముల ప్రకాష్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. చంద్రయాన్-3 చంద్రుని ఉపరితలపై దిగే కార్యక్రమాన్ని టివిల ద్వారా ప్రపంచ దేశాలతో పాటు భారత ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారన్నారు. చంద్రయాన్-3 విజయవంతం కాపవడం పట్ల భారత శాస్త్రవేత్తలకు బిజెపి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

టమాట మండీకి వచ్చే వాహనాల నుండి

## ఎటువంటి రుసులు వసూలు చేయకూడదు

- కక్కలపల్లి పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి

అనంతపురం రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిట్ పిటిషన్ 11293/2021 తీర్పు మేరకు మరియు పంచాయతీరాజ్ కమిషనర్ మెమో నెం.3840 మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న టమాట మండీలకు వచ్చిపోయే వాహనాల నుండి ఎటువంటి రుసుముల వసూలు చేయరాదని టమోటా మండీ పరిసర ప్రాంతాలలో గ్రామ పంచాయతీ తరపున ప్రజలందరికీ తెలిసేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగినది. కావున మండీకి వచ్చే వాహన డ్రైవర్లు ఎటువంటి రుసుము చెల్లించవద్దని తెలియజేయడమైనది. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లఘించి ఏవరైనా అనధికారికంగా డ్రైవర్ల నుండి రుసుములు వసూలు చేసిన యెడల వారిపై కోర్టు ధిక్కరణ క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేయబడడం జరుగుతుందని విస్తరణ అధికారి ఎస్.మాధవి, పంచాయతీ కార్యదర్శి జి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిజయేశారు.

## వక్కలిగ సేవాసమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

అమరాపురం,ఆగస్టు 23,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి బంస్‌స్టాండ్ వరకు చంద్రయాన్-3 విజయవంతం కావడంతో వక్కలిక సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బైక్ ర్యాలి నిర్వహించారు,ఈ సందర్భంగా శ్రీ విద్యానకేతన్ పాఠశాల కర్పండెంట్ నాగినిపల్లి మంజునాథ్ మాట్లాబుతూ చంద్రయాన్-3 విజయవంతం కావడం ద్వారా భారత విప్రో చరిత్ర సృష్టించిదని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం నందు సేవా సమితి సభ్యులు రఘు,రమేష్,నాగభూషన్,వీరకేతరాయ,శివకుమార్, రమేష్,మల్లికార్జున,హనుమంతరాయ,తిప్పేస్వామి,లింగరాజు,నగేష్,సునామి శివ తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడను అడ్డుకున్న పోలీసులు

మున్సిపల్ కార్మికులను నిర్బంధించిన పోలీసులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులు చలో విజయవాడకు పోనివ్వకుండా బుధవారం పోలీసులు అడ్డుకున్నారు. ముందస్తుగా పట్టణ పోలీసులు పలువురు కార్మికులను నిర్బంధించి ఉదయం నుండి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే ఉంచుకున్నారు. గురువారం విజయవాడలోజరిగే ఈ ధర్నాకు వెళ్ళకుండా ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకోవడం జరిగింది. అలాగే ఎనుములపల్లికి చెందిన వెంకటేశు అనే కార్మికుడు కాలు విరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా, అతనిని కూడా ఎలాంటి కనికరం లేకుండా స్టేషన్‌కు తీసుకెళ్ళి నిర్బంధించడం పట్ల విమర్శలు వ్యక్తమౌతున్నాయి. అరెస్ట్ అయిన వారిలో పుట్టపర్తి మున్సిపల్ కార్మికులు పెద్దన్న, రామయ్య, గోవిందు, నరశింహులు, నాగార్జున, వెంకటేశు, రామదాసు, పి.వెంకటేశు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కరవుపీడిత జిల్లాగా బళ్లారిని ప్రకటించండి

- జిల్లా రైతుసంఘం నాయకుల డిమాండ్



పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

బళ్లారి, ఆగస్టు23, ప్రభాతవార్త

తీవ్ర వర్షాభావంతో రైతులకు ఖరీఫ్ సీజన్‌లో నష్టాలకు గురి చేసినట్లు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బళ్లారి జిల్లాను కరవుపీడిత జిల్లాగా ప్రకటించాలని రైతుసంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పత్రికాభవన్‌లో బుధవారంనాడు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు సంగనకల్ కృష్ణ తదితర నాయకులు పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ వర్షాలు కురుస్తాయని భావించి జిల్లాలో 15 వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు విత్తనం సాగుచేశారని, అయితే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటలు నాశనమైనట్లు, మరొకవైపు తుంగభద్ర హెచ్ఎల్‌సీ, ఎల్లెల్సీ కాలువలకు నీరు వదిలినా పూర్తిస్థాయిలో టీబీ డ్యాం నిండకపోవడంతో ఆయకట్టు కింది ప్రాంతం రైతులకు నీరు అందడంలేదని దీంతో పూర్తిస్థాయిలో రైతులు పంటలు సాగుచేయలేదని, కావునా జిల్లాను కరవుపీడిత జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా హార్టికల్చర్‌శాఖ వారు నర్సరీ పెంపకానికి రూ.30 లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం ఇస్తున్నది. ఇంతకముందు నేరుగా రైతులకు ఈ సబ్సిడీ లభించేది. అయితే అనంతరం ఏజెన్సీల ద్వారా దీనిని కొనసాగించారు. సదరు ఏజెన్సీల వారు రైతుల నుంచి రూ.5 లక్షల వరకు డబ్బు అడుగుతున్నట్లు ఆరోపించారు. అధికారులతో కుమ్మక్కై రైతులకు కొంత మొత్తం అందజేసి మిగిలిన డబ్బు తామే తీసుకునే ప్రయత్నం జరుగుతున్నదని, ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు నేరుగా ఈ నిధులు అందేలా చూడాలని పేర్కొన్నారు. కాలువలో నీటికొరతతో రబీ సీజన్‌లో జొన్న పంటను సాగు చేసేందుకు రైతులు హెచ్చుగా ఆసక్తి చూపుతున్నారని, ఈ నేపథ్యంలో విత్తనం కొనుగోలుకు సమాయత్తమయ్యారు. బహిరంగ మార్కెట్‌లో హేటెక్ కంపెనీ-3201 మూడు కిలోల విత్తనం జొన్న ధర రూ.800గా ఉన్న ధర ప్రస్తుతం రూ.950కు పెంచారని తెలిపారు. అధికారులు జొన్న ధర నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో సంఘం నాయకులు ఎర్రిస్వామి, ఈశ్వరప్ప, ఆంధ్రాశ్ మారెన్న, సంగనకల్ ఎస్.కె.గాదిలింగప్ప, తిమ్మప్ప, శ్రీరాములు, బైలూరు వీరేష్, కన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల సాకుతో ప్రతిపక్షాల ఓట్లు తొలగించే కుట్ర

- గోనుగుంట్ల ఓటును గల్లంతు చేసేందుకు కుయుక్తులు - షిఫ్టింగ్ పేరుతో ఓట్ల మార్పిడి అస్థవ్యస్తం - బిజెపి నాయకుల ఆరోపణ

ధర్మవరం టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

దొంగ ఓట్లపేరుతో ప్రతిపక్షాలకు చెందిన అర్హులైన వారి ఓట్లను తొలగించేందుకు ఎంఎల్ఎ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుట్రపన్నుతున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. పెద్దఎత్తున దొంగ ఓట్లను గత టిడిపి హాయంలోనే చేర్చారని ఎంఎల్ఎ అనడాన్ని బిజెపి నాయకులు ఖండించారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు. తుంపర్తి పరమేష్ మాడ్లాడుతూ ప్రజా స్వామ్యం, 2014 ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే తాను ఓడిపోయినట్లు కేతిరెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 2014, 2024 ఎన్నికలకు ముందు కూడా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంఎల్ఎగా ఉన్న సమయంలో ప్రతిపక్షాలు దొంగ ఓట్లు ఎలా చేర్పించగలరని ఆయన ప్రశ్నించారు. గోనుగుంట్ల సూర్యనారాయణ దొంగ ఓట్లకు వ్యతిరేకమని నాటి తన పాలనలో దొంగ ఓట్లకు అవకాశం ఇచ్చిన అప్పటి తహశీల్దార్‌పై విచారణ జరిపించి సస్పెండ్ చేయించిన ఘనత గోనుగుంట్లకే దక్కుతుందని తెలిపారు. అద్దె ఇళ్ళలో ఉన్నవారు ఇళ్ళను మారడం సహజమని, అంతమాత్రాన వారి ఓ

03ATP23_03ATP23.qxd 23-08-2023 PM 11:18 Page 1



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం - పిడిఎస్‌యు నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఈ నెల అనంతపురం రామయ్య కాలనీ సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేం ద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 23 ఇంటర్మీ డియెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 3వేల మందికిపైగా విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. భారతదేశంలో రెండ వ కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరైన వసతులు లేక, మధ్యాహ్న భోజనం సదుపాయం లేక, ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉండడం వల్ల విద్యార్థులు ఇంటర్మీడియెట్ విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈ సంవత్సరం పుస్తకాలను విద్యార్థులే కొనుక్కోవాలని సర్కులర్ జారీ చేయడం కరువు ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో విద్యార్థులకు విద్యార్థుల తల్లిదం డ్రులకు అదనపు భారం కాదా అని ప్రశ్నించారు. ఇలా చేస్తే.. ప్రభుత్వ విద్యను దూరం చేయడ మే అవుతుందన్నారు. కాబట్టి పిడిఎస్‌యుగా ఒకటే డిమాండ్ చేస్తున్నాం.. జూనియర్ కళాశా ల లోని ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, వసతు లు కల్పించాలని, మధ్యాహ్న భోజన సదు పాయాన్ని, పుస్తకాలను అందించే విధంగా చర్యలు తీసుకోకపో తే రాబోయే రోజుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు బండారు శంకర్; రమణ, రాంఆబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

## బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక
### - జిల్లా అధ్యక్షులుగా మస్తాన్.. ప్రధాన కార్యదర్శిగా కుళ్లాయిస్వామి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

నగరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో బుధవారం బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులుగామస్తాన్, జిల్లాప్రధాన కార్యదర్శిగా కుళ్లా యిస్వామిలను ఎన్నుకున్నారు. అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా రాజశేఖర్ నాయుడు, గౌరవ అధ్యక్షులుగా మారుతి ప్రసాద్, గౌరవ సలహాదారులుగా వెంకటేశ్వర్లు, ట్రెజరర్‌గా రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంబయ్య, వైస్‌ప్రెసిడెంట్‌గా గోవిందరెడ్డి, సతీస్, శివారెడ్డి సుజాత, ఉష, జా యింట్ సెక్రెటరీగా శ్రీనివాసులు, అరుణకుమారి, నాగమణి, ఆదినారాయ ణ, నారాయణ నాయక్, ఈసీ మెంబర్లు సత్యనారాయణ, నారాయణమ్మ, మాధవిలత, శాంతమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డెన్ల సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్య మత్యంగా ముందుకు నడవడాలన్నారు. అనంతరం బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి చేతుల మీదుగా ఆగస్టు 15న అవార్డు అందుకున్న ముగ్గుర్ని సన్మానించారు. అలాగే ఫుడ్ కమిషన్ చైర్మన్‌తో సన్మానం పొందిన గుత్తి బిసి హాస్టల్ వార్డెన్ నాగమణి కూడా సన్మానించారు. ఆ తర్వాత డిడిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏబిసి డబ్ల్యూఓలు సుభాషిని, రంగమ్మ, పర్యవేక్ష కులు నాగరత్నమ్మ, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం సభ్యులు

డిడిని సన్మానిస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు బెస్తలందరికి అందిద్దాం రండి - బెస్త సేవా సంఘం నేతలు

అనంతపురం రూరల్,ఆగస్టు23ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాడిన తరువాత ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పార్టీలకు,కులాలకు,మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగు తుందని జిల్లా బెస్త సేవా సంఘం అధ్యక్షులు కె.వి.రమణ,గౌరవ అధ్యక్షులు చంద్రబాబు, డాక్టర్.కె.శ్రీనివాసులు తెలిపారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు బెస్తలందరికి అందిద్దాం రండి అనే కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు పొందేటటువంటీ అర్హత ప్రతి పేద బెస్త వానికి ఉన్నాదన్నారు. కావున ప్రభుత్వం అందించే ప్రతి పథకం బెస్తలందరు తూచా తప్పకుండా పొందాలన్నారు. సంక్షేమ పథకాలు అన్నీ వలంటరీ,సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా జరుగుచున్నవని కాని బెస్త కులంలో ఉన్న వెనుకబాటుతనం వలన చదువు, సంధ్యలు లేకపోవడం వలన చాలా మంది ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొందలేక పోతున్నారన్నారు.కావున అర్హత ఉండి పథకాలు అందని వారు ఏవరైన ఉంటే బెస్త సేవా సంఘం ఆఫీసు దృష్టికి కాని,జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజక వర్గలోని నాయ కుల దృష్టికి తీసుకపోయి సంక్షేమ పథకాలను పొందలన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల పత్రాలను అందివడం జరుగుతుందని ఈ అవకాశంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మరింత ఆర్థికం గాను, సామాజికం గాను, ఎదగాలని అందుకు బెస్త సేవా సంఘం మీవెన్నంటే ఉంటుం దన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షే మ పథకాలు బెస్తలందరినఇ అందిద్దాం రండి సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం నాయకులు బాల న్న, నాగేంద్ర, గంగప్ప, శ్రీరాములు, రమేష్, నారాయణస్వామి, నర్సప్ప, ఆదినారాయణ, నారాయణ మూర్తి,ధనుంజయ, రాము,పాపన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం.

## కోతలు లేని విద్యుత్‌ను రైతులకు అందించాలి
### ఇటుకలపల్లి సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు, సిపిఐ నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం కోతలు లేని విద్యుత్‌ను అందించాలి,విద్యుత్ కోతలకు నిరసనగా రైతులు,సిపిఐ నాయకులు అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రూరల్‌లోని గ్రామాల్లో విద్యుత్ ఎపుడు వస్తుందో ఏప్పుడు పోతుందో ప్రజలు అర్థం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో నడం జరుగుతుందన్నారు.అదే విధంగా రైతులు లక్షలు పెట్టుబడులు పెట్టీ బోరు బావులకింద పంటలు సాగు చేసుకుంటున్న రైతుల పంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిస్తుండంతో పొలాలకు నీళ్ళు లేక పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో అన్ని బోరుల వద్ద కాపలా ఉండాల్సి వస్తుందన్నారు.విద్యుత్ కోతల వలన ఇల్లులోని చిన్న పిల్లలు ,వృద్దులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకోందన్నారు. నిత్యం విద్యుత్ కోతలు విధిస్తుండంతో వేసిన పంటలు ఎండిపోయి పంట చేతికి అందక అప్పుల పాలు కావడం జరుగుతుందని రైతుల కష్టలు విద్యుత్ శాఖ అధికారులకు ఏ మాత్రం పట్టడంలేదని మండి పడ్డారు. అధికారులు వెంటనే స్పందించి కోతలు లేని విద్యుత్‌ను 9గంటలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుతోటపల్లి ఎంపిటిసి కెపి.సోమశేఖర్‌రెడ్డి, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిరుతల మల్లికార్జు, రామకృష్ణ, ఇటుకల పల్లి మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి, నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు,సిపిఐ నాయకులు.

## 25న అనంతపురంలో మెగా జాబ్‌మేళా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఈ నెల 25వ తేదిన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళాలలో భాగంగా అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు హాజరు కావచ్చని తెలిపారు. 2022లో డిగ్రీ పూర్తి చేసుకున్న వారు కూడా హాజరు కావాలని సూచించారు. 25న జరిగే ప్రారంభ కార్యక్రమంలో కమిషనర్ పోలా భాస్కర్ పాల్గొని అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 33 కంపెనీలు పాల్గొంటాయని, సుమారు 2103 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ప్రముఖ బ్యాంకులు ఆక్సిస్, ఐడిఎఫ్‌సి, ఐడిబిఐతోపాటు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, డీమార్ట్ వంటి ఇతర కంపెనీ(సంస్థలు) పాల్గొంటాయని తెలిపారు. ఈ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వీటితోపాట పేటియం, ఈనాడు, సిజెంట్, మెడ్‌ప్లస్, రిలయన్స్, టాటా మోటార్స్ వంటి సంస్థలు పాల్గొనున్నాయి. అనంతపురం, సత్యసాయి, నంద్యాల జిల్లాల నుంచి ప్రభుత్వ కళాశాలల్లో చదివిన వారు పాల్గొంటారని చెప్పారు.

### మహారాజ్ ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందం
### ఏపివైపిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే వీరాంజినేయులు

అనంతపురం రూరల్,
ఆగస్టు 23 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ఏకలవ్య నగర్‌లో మహారాజ్ ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని టిడిపి ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏపివైపిఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే వీరాంజినేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకుల కుల దైవం త్యాగశీలి, విలువిద్యలో మేటీ,గొప్ప యోధుడు అయిన మహారాజ్ ఏకలవ్యని నూతన విగ్రహంను ఏకలవ్యనగర్‌లో ఏర్పాటు ప్రారంభోత్సవ కార్యక్రమంకు నన్ను ముఖ్య అతిధిగా పిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఏకలవ్యని విగ్రహాలను ఎరుకులు నివాసించే ప్రతి కాలనీలో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.అనంతరం ఏకలవ్యని విగ్రహంను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భగా ఎస్టీ ఎరుకుల కుల సంఘ నాయకులు ఏపివైపిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే వీరాంజినేయులును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపివైపిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు దేవరకొండ శంకర్‌రావు,సాకే చిరంజీవి,ఉమామహేశ్వరి,సాకే ఎర్రిస్వామి, లక్ష్మినారాయణ,మారుతి,గుజ్జల గంగాధర్,సాకే శేఖర్, ఎస్టీ ఎరుకుల కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపివైపిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే వీరాంజినేయులు

### గుత్తి బిసి హాస్టల్ వార్డెన్‌ను సన్మానించిన డిడి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

నగరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో బుధవారం బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం సమావేశం జరిగింది. ఇటీవల ఫుడ్ కమిషన్‌చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి గుత్తి బిసి బాయ్స్ కాలేజ్ హాస్టల్‌ని ఆకస్మికంగా తని ఖీ చేసి వార్డెన్ నాగమణిని అభినందిస్తూ సన్మా నించినందుకు, బిసి హాస్టల్ వార్డెన్‌ల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో ఏబిసిడబ్ల్యూఓ సుభాషిని, రంగమ్మ, వార్డెన్‌లు పాల్గొన్నారు.

వార్డెన్ నాగమణిని సన్మానిస్తున్న డిడి కుష్బూ కొఠారి

### ప్రముఖ కవి రాచపాళెంకి విమలా శాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

అనంతపురం,
ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ రచయిత, విమర్శకులు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డికి ఈ ఏడాది అత్యుత్తమ పురస్కారం లభించింది. 2023 సంవతస్రంనకు గాను విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారముకి ఎంపిక అయ్యారని అనంతపు రానికి చెందిన విమలా శాంతి సాహిత్య సేవా సంస్త చైర్మన్, ప్రముఖకవి, శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ సంస్థ తరపున ఈ ఏడాది విమల శాంతి సాహిత్య జీ విత సాఫల్య పురస్కారమును విమర్శరం గానికి ఇవ్వలనుకున్నాం అని కమిటీకి తెలియజేశానన్నారు. ఆ రంగంలో 75 సంవత్సరాలు-ఆపై బడిన సాహిత్య విమర్శకున్ని ఎంపిక చేయండని జ్యూరీ సభ్యులు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, ఆచారయ్య మేడిపల్లి రవికుమార్, అట్టాడ అప్పల్నాయుడులని కోరినట్లు శాంతి నారాయణ తెలిపారు. ఆ ముగ్గురు నాలుగైదు పేర్లను పరిగణలోకి తీసుకుని, సీరియస్‌గా చర్చించి అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేరును విమలాస్మారక సాహిత్య జీవిత సాఫ్యల పురస్కారం కోసం ఎంపిక చేసి కమిటీ వారు నాకు తెలియజేశారు అని ఆయన చెప్పారు.

రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

## ప్రకాశం పంతులు జీవితం ఆదర్వనీయం
### - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం,
ఆగస్టు 23 ప్రభాతవార్త

ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపునిచ్చారు. టంగుటూరు ప్రకాశం పతులు జయంతిని పుర స్కరించుకుని నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబ ర్‌లో టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రకాశం పంతులు అతి సామాన్య కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కమల్‌భూషణ్, అనిల్‌కు మార్‌రెడి ,డ ఎస్ఈ నాగమోహన్, కార్యదర్శి సంగం శ్రీనివాసులుతోపాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న మేయర్ తదితరులు

### 28న సిరిధాన్యాలతో ఆరోగ్య, పర్యవరణ పరిరక్షణపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఐక్య రాజ్య సమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరంగాప్రకటించిన నేపథ్యంలో ఎకో క్లబ్, ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర) అనంతపురం వారు కృషిరత్న డా.ఖాదర్‌వలీచే సిరిధాన్యాలతో ఆరోగ్య, పర్యవరణ పరిరక్షణ అనే అంశంపై ఈ నెల 28న డ్రామహాల్, ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర) అనంతపురంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికలను ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, పరిపాలనాధికారి వెంకటరమణ, ఎకో క్లబ్ కన్వీనర్ డా.బి.మనోహర్‌రెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.శ్రీదేవి, ఇతర కళాశాల ప్రిన్సిపాల్స్ డా.శంకరయ్య, డా.రామకృష్ణ, డా.లక్ష్మయ్య, డా.రఘురామమూర్తి, డా.విజయలక్ష్మి, వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.అనంతరెడ్డి, డా.ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతాం
### - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లకు దిశ నిర్దేశం
### - పాల్గొన్న పరిశీలకులు రమణారెడ్డి

అనంతపురం అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి దిశ నిర్దేశం చేశారు. బుధవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ పరిశీలకులు రమణారెడ్డి హాజరయ్యారు. ఈసం దర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. ఓటర్ వెరిఫికేషన్‌కు ఇక నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు బిఎల్ఓ, బిఎల్‌ఏలను జతచేసి వార్డులలో పని చేయించాలన్నారు.

రాబోయే ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం కావాలని, వార్డులలో అంద రూ కలిసికట్టుగా పని చేద్దామని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడించాలని, అందరూ సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రం లో అరాచకం తాండవిస్తోందని, ఎక్కడ చూసినా పార్టీ శ్రేణులపై దాడులు పెరిగిపోయాయని, మన పిల్లల భవిష్యత్తు కోసం, పార్టీని కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ పరిశీలకులు రమణారెడ్డి మాటాడుతూ.. అన్ని కమిటీలు పని చేస్తే గెలుపు సాధ్యమ ని, ఓటర్ వెరిఫికేషన్ హౌస్ మ్యాపింగ్‌లో చురుకుగా పాల్గొ నాలని, పిలుపునిచ్చారు. కార్య క్రమంలో క్లస్టర్ యూనిట్ ఇన్ చార్జ్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి

## సబ్‌రిజిస్ట్రార్‌గా గ్రూప్-I అధికారి
### - బాధ్యతలు చేపట్టిన యంగ్ తరంగ్ భార్గవ్

అనంతపురం న్యూటౌన్,
ఆగస్టు 23 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ఓ కార్యాలయం జాయింట్-1 సబ్‌రిజిస్ట్రార్‌గా గ్రూప్-1 అధికారి యంగ్ తరంగ్ భార్గవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సుమారు రెండు నెలల అనంతరం ఖాళీగా ఉన్న ఆ స్థానంలోకి ఆయన వచ్చారు. కార్యాలయంపై ఏసిబి దాడులు అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో పలువురు జాయింట్ వన్ స్థానంకోసం ముమ్మరంగా ప్రయత్నించారు. అయితే ఆలస్యంగానైనా కొత్త అధికారిని, అదీకాక గ్రూప్ వన్ అధికారిని, అందులోనూ యువకుడిని జాయింట్ వన్ సబ్ రిజిస్ట్రార్‌గా నియమించడం శుభ పరిణామం అని చెప్పవచ్చు. నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన భార్గవ్‌కు ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌లు టిజి రెడ్డి, మహ్మద్ ఇస్మాయిల్ కార్యాలయ సిబ్బంది పూల బొకేలు అందించి అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన ఎస్ఆర్ఓ భార్గవ్ మరాయదపూర్వకంగా రిజిస్ట్రేన్ శాఖ డిఐజి మాధవిని కలిశారు.

నూతన సబ్‌రిజిస్టర్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్న టిజి రెడ్డి

## నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

అనంతపురం రూరల్,
ఆగస్టు 23 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ బిఎన్ఆర్ కాలనీలో నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సర్పంచ్ అంజినేయులు యాదవ్, ఎంపిటిసి గౌస్, మాజీ ఎంపిటీసి రమణారెడ్డి, నాయకులతో కలసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి ఆదేశాల మేరకు పంచాయితీ లోని బిఎన్ఆర్‌కాలనీలో ఉచిత తాగునీటీ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని ఈ ప్లాంట్ వలన కాలనీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించిన్నట్లు ఉంటుదన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరలక్ష్మి, వైకాపా నాయకులు అక్కంపల్లి మాధవరెడ్డి,ఉట్టీ బాలకృష్ణ,పూజారి రామ్మోహన్,సిండికేట్‌నగర్ మాధవరెడ్డి, భానుకోట శివ,రాకెట్ల రామాంజినేయులు,సుభాహన్, రామ్మోహన్‌రెడ్డి,పోట్టీ బాష,మాబ్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## రేషన్ బియ్యం అక్రమ రవాణ అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తహశీల్దార్

బుక్కరాయసముద్రం,
ఆగష్టు 23 ప్రభాతవార్త

పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణ అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పుడ్ అడ్వైజరి కమిటి చైర్మన్ తహశీల్దార్ రమా దేవి, కో చైర్మన్ ఎంపీపీ సునీత అన్నారు. బుధవారం మండల తహవీల్దార్ కార్యాలయం లో కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు చేపడుతామన్నారు.బియ్యం సరఫరాలో ఎక్కడైనా అవకతవకలు ఉంటే తమ దృష్టికి తీసుక రావాలన్నారు. మండలంలో గ్యాస్ ఏజెన్సీలు అధనంగా డబ్బులు వసూలు చేస్తే కమిటి దృష్టికి తీసుకరావాలన్నారు.వాటితో పాటు అంగన్వాడి,హస్టల్ పిల్లలకు సక్రమంగా భోజనం అందించేలా చర్యలు చేపడుతామన్నారు.ప్రతి నెల పుడ్ అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపిడిఓ విజయభాస్కర్,డిప్యూటి తహశీల్దార్ ప్రతాఫ్‌రెడ్డి,కమిటి సభ్యలు తదితిరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అదికారులు,కమిటి సభ్యలు

## ఐస్ ఫ్రీ ఇన్‌జిఎ సైన్స్ క్యాంప్ ప్రారంభమైంది

- అనంతపురం,క్లాక్‌టవర్ ఆగస్టు 23,ప్రభాతవార్త: అనంతపురం ఆర్డిటీ స్కూల్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఐస్ ఫ్రీ ఇన్‌క్లూజివ్ సైన్స్ పేరుతో వారం రోజుల పాటు నిర్వహించే సైన్స్ క్యాంపును ప్రారంభించారు. సమగ్ర శిక్షణ ఆంధ్రప్రదేశ్, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అనంతపురంలోని ఆర్డిటీ స్కూల్ ఫర్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్‌లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ వారం రోజుల పాటు ఐస్ ఫ్రీ ఇన్‌క్లూజివ్ సైన్స్ క్యాంపును నిర్వహిస్తోంది.రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌కు చెందిన మాంచో ఫర్, ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వికే అధ్యక్షతన శిబిరాన్ని ప్రారంభిం చారు. 2012లో చక్షుమతి అనే ఎన్‌జీఓ దృష్టిలోపం ఉన్న పిల్లల మధ్య పని చేస్తుంది.ఐస్ ఫ్రి సైన్స్ పమ్మర్ క్యాంప్స్ పేరుతో మొదటి ప్రపంచ ఉద్యమాన్ని ప్రారంభించింది.దృష్టి లోపం ఉన్న విద్యార్థులు వారి కుటుంబాలు మరియు సమాజంతో శాస్త్రీయ దృక్పథాన్ని సృష్టించడం మరియు సైన్స్ అండ్ టెక్నాటజీలో ఉన్నత విద్యను అభ్యసించడంలో వారి అడ్డంకులను అధిగమించడానికి ఆచరణాత్మక మరియు సాంకేతిక మార్గాలను చూపించడం శిబిరం యేక్క ప్రధాన పాత్ర.

## టిడిపితోనే అభివృద్ధి
### - టీడీపీ మండల నాయకులు

రాప్తాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోనే మరూరు గ్రామంలో మహాశక్తి చైతన్య యా త్ర కార్యక్రమం నిర్వహనలో భాగంగా గ్రామ స్తులకు గత తేదేపా ప్రభు త్వం హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పథకాలను స్థానిక గ్రామ, మండల నాయ కులతో కలిసి వివరించి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని, ఇందులో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి ప రిటాల సునీతని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని స్థానికులను కోరారు. గ్రామ నాయకులతోపాటు తెలుగు మహిళా కమిటీ సభ్యులైన రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిదేవి, హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, మాధవి మేనక, ధనలక్ష్మి, స్వర్ణ, అనిత, పెద్ద లక్ష్మిదేవి, రామాంజినమ్మ, చె న్నమ్మ, సావిత్రి అస్మత్, వరలక్ష్మి, అక్కమ్మ, హేమ తదితరులు పాల్గొ న్నారు.

## చిరస్మరణీయులు టంగుటూరి ప్రకాశం పంతులు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిరస్మణీయులను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రప టానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23వతేదీన ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెం గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బయ్య, గోపాలకృష్ణయ్య దంపతులకు జన్మించారు. ఆయన చిన్న వయసులో నాటకాలు వేసేవారని, ఆటల్లో చురుగ్గా వుండేవా రన్నారు. వల్లూరులో ఆయన ప్రాథమిక విద్య సాగిందని, మద్రాసులో న్యా య శాస్త్రం చదివారని, ఇంగ్లాండ్‌లో బారిష్టర్ చదివారని, అనంతరం మద్రా సు ఉన్నత న్యాయస్థానంలో ప్రాక్టీస్ ప్రారంభించారన్నారు. 1921లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారన్నారు. స్వరాజ్య అనే దిన పత్రికలను నడిపారన్నారు. 1921లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారన్నారు. 1928లో మద్రాసులో సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని తుపాకికి ఎదురు నిలిచి కాల్చమని సవాల్ చేశారని, ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్రకేసరి బిరుదును ఇచ్చి గౌరవించారన్నారు. 1937లో కా ంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు రాజాజీ మంత్రివర్గ ంలో ఆయన రెవెన్యూ మంత్రి అ య్యారని, 1946లో మద్రాసు రా ష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై 13 నెలల పాటు ఆ పదవిలో కొనసా గారన్నారు. 1952లో ప్రజా పార్టీని స్థాపించి అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులందరూ ఎన్ని కల్లో ఓడిపోయేటట్టు చేశారని, అదే ఏడాది డిసెంబర్‌లో పొట్టి శ్రీరా ములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహారదీక్ష చేస్తూ మృతి చెందడంతో ఉద్యమం తీవ్రతరమైంద న్నారు. 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి నప్పుడు తొలి ము ఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు నియమితుల య్యారన్నారు. టంగు టూరి ప్రకాశం పంతులు చేసిన సేవలకు గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారన్నారు. ఆయన సేవలు ఎంతో గొప్ప వని, ఆయన అడుగు జాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్‌జైన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఆనంద్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొ ఠారి, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్ర మణ్యం, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరిండెంటెంట్ పుణ్యవతి, ఎఒ శ్రీధర్, బిసి వెల్ఫేర్ కార్పోరేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

## పయ్యావుల కేశవ్‌కు కొడుకు పెళ్లికంటే దొంగ ఓట్లు కాపాడేందుకే విశ్వప్రయత్నం

### - ఎన్నికల్లో ఓడుతామని కుంటి సాకులు - దొంగ ఓట్లపై చర్చకు సిద్ధమా..
### - వైసీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తన కుమారుడి పెళ్లిని కూడా పక్కన పెట్టి టిడిపి దొంగ ఓట్లను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తు న్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో ఆయ న బుధవా రం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఇటీవల ఉరవకొండ నియోజకవర్గ ఎన్నికల అధికారులుగా పని చేసిన జడ్పి సీఈఓలు శోభాస్వరూపారాణి, భాస్కర్‌రెడ్డిల సస్పెన్షన్ వ్య హారంపై టీడీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వారి హయాంలో 2129 ఓట్లను వివిధ కారణాలు చూపుతూ తొలగించా రన్నారు. అయితే సరైన నిబంధనలు ఓట్ల తొలగింపులో పాటించలేదని మాత్రమే వారిని సస్పెన్స్ చేశారు కానీ అక్రమంగా ఓట్లను తొలగించారని కాదన్నారు. అయితే టీడీపీ నేతలు తమ అనుకూల మీడియా సోషల్ మీడియా ద్వారా టీడీపీ వర్గీయుల ఓట్లు ఏకపక్షంగా తొలగించారని వారి ఇరువురిని సస్పెన్స్ చేశారని ప్రచారం చేసుకుంటూ తమకు అనుకూలంగా మల్చుకుటున్నారన్నారు. సస్పెండ్ అయిన అధికారులు తప్పు చేశారని, ఎన్నికల కమిషనర్ ఎక్కడా చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే తొలగించిన ఓ ట్లలో అన్ని పార్టీలకు చెందిన వారివి ఉన్నాయని, ఇందులో చనిపోయిన వారు, పెళ్లి చేసుకుని ఇతర ప్రాం తాలకు వెళ్లిన వారు ఉన్నారని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజక వర్గంలో టీడీపీ మద్దతు దారులవని దాదాపు 8వేల దొంగ ఓట్లు ఉన్నాయని, ఇదే అంశాన్ని తన తండ్రి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వ ర్‌రెడ్డి ఎన్నికల కమిషనర్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేశారన్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాలకు సంబ ంధం లేని వారు గ్రామాలతో పాటు ఉరవ కొండ పట్టణం లో కూడా ఓట్లు కలిగిన వారు ఇతర దేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు ఉన్నారన్నారు. ఈ ఓట్లన్నీ తొలగిస్తే రాజకీ యంగా తన మనుగడ రాష్ట్ర ంలో ఉండదన్న భయంతో పయ్యావుల కేశవ్ సిఇఒ సస్పెండ్ వ్యవహారాన్ని బూచిగా చూపి బిఎల్ఓలను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకా కుండా ఉరవకొండ నియోజకవర్గంలో 6వేల దొంగ ఓట్లు వైసీపీ వారు చేర్పి ంచారని పయ్యావుల కేశవ్ చెబుతున్నారని, ఆరు వేలు కాదు 300 దొంగ ఓట్లు చేర్పించామని పయ్యావుల కేశవ్ నిరూపిస్తే తాము ఆయన ఏం చెప్పి నా దానికి సిద్ధపడుతామని సవాల్ విసిరారు. నిరూ పించలేకపోతే నీవు ఏం చేస్తావ్ అని ఆయన ప్రశ్నించారు. ఉరవకొండ నియోజకవర్గంలో టీడీపీ నేతల దొంగ ఓట్లపై త్వరలోనే తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న ప్రణయ్‌రెడ్డి

## నిజం..మా మధ్య విభేదాలు లేవు - మీడియాతో వేణురెడ్డి, ఇంద్రజ

హిందూపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త

మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు, కేవలం అసత్య ప్రచారం మాత్ర మేనని వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక భర్త వేణురెడ్డి, మున్సి పల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ వెల్లడించారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ చాంబర్‌లో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేణురెడ్డి, ఇంద్రజతో పాటు చల్లాపల్లి బాబు రెడ్డి, పలువురు ఆ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. వీరి మధ్య నిజంగా కో ఆపరేషన్ లేక ఆపరేషన్ అన్నది రానున్న రోజుల్లో తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే ఎంఎల్‌సి ఇక్బాల్ స్థానంలో ఇన్‌చార్జ్ బాధ్యతలను ఆ పార్టీ అధిష్టానం కొత్తగా దీపికావేణుకు అప్పగించింది. గత నెల 9న నూతన ఇన్‌చార్జ్ ఇక్కడికి వచ్చిన తరువాత నాయకులు కలిసి సహకరించాలని కోరడం జరిగింది. ఈ క్రమంలో అప్పుడే చైర్‌పర్సన్ ఇంద్రజ నివాసానికి వెళ్లి సమావేశం అయ్యా రు. ఆ తరువాత ఇన్‌చార్జ్ దీపిక పాల్గొన్న కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ హాజరు కాకుండా కొన్ని కారణాలు చెప్పి దూరంగా వుంటూ వచ్చారు. దీని ప్రభావం కారణంగా కొన్ని విభేదాలు తీవ్రస్థాయికి వెళ్లాయి. రెండు రోజుల క్రితం చైర్ పర్సన్ భర్తను మట్కా నిర్వహణ, కర్ణాటక మద్యం సరఫరా కేసులో పోలీ సులు అరెస్ట్ చేశారు. సమస్య మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి వెళ్లడంతో సమన్వయంతో పార్టీ కోసం పనిచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే బుధవారం సమావేశం జరి గింది. ఆ తరువాత వైసి పి నూతన కార్యాలయానికి చైర్‌పర్సన్ ఇంద్రజతో పాటు వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సి లర్లు, నాయకులు వెళ్లారు. వేణురెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరి గిన చలివెందుల పంచాయతీ ఎన్నికల్లో వైసిపి గెలు పొంది టిడిపిని సవాల్ చేసిందని గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దీపిక గెలిచి హిందూపురం టిడిపి కంచుకోట కాదని జగన్ అడ్డా అని రుజువు చేస్తామన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పార్టీలో విభేదాలు తాత్కాలికమేనని తామంతా వైసిపి కుటుంబసభ్యులమన్నారు. సిఎం జగన్ నాయకత్వంలో తామంతా పనిచేసి రానున్న ఎన్నికల్లో హిందూపురం నుండి వైసిపి గెలుపొందుతుందని అన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో వైసిపి నాయకులు

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

### - అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
### - శివరామిరెడ్డి కాలనీలో జోగి కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన నేతలు

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన జోగి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముఖ్య అతిథులుగా హాజరైనవారు ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్‌తో కలిసి భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన సంచార జాతులకు చెందిన కులాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశార న్నారు. సంచార జాతులకు చెందిన ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా విద్యాపరంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాల న్నారు. కమ్యూనిటీహాల్‌కు ఎంపీ నిధులు ప్రస్తుతం 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని మరో 10 లక్షల రూపాయలు త్వరలోనే వస్తాయని వాటికి తోడు ప్రభుత్వం నుండి 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, వైస్ ఎంపీపీ యం. నరసింహులు, వార్డు సభ్యుడు వశేరే మల్లికార్జున, ఎంపీటీసీ మం జుల, పంచాయతీరాజ్ డీఈఈ అరుణ్‌కుమార్, ఏఈఈ మధు సూదన్‌రావు, వైసీపీ నాయకులు ఎస్.తిప్పయ్య, కె.గోవిందు, యం.బసవరాజు. జోగి భీమన్న, అమర్నాథ్, జోగి హనుమంతరాయుడు, పెద్ద అంజినప్ప, జోగి విజయ్, అంజి, సిద్దా, వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

**అందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం కట్టుకోండి :** జాతీయ రహదారి పక్కన మీకు విలు వైన ఇంటి స్థలాలు ఉన్నాయని గుడారాలు కాకుండా పక్కా ఇళ్లు నిర్మించుకోవాలని ఎంపీ త లారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. భూమిపూజ అనంతరం అక్కడకు పెద్దఎత్తున తరలివచ్చిన సంచార జాతులకు చెందిన వారిని ఉద్దేశించి వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేదలందరికీ లక్షలాది పక్కా ఇళ్లు నిర్మిస్తున్నారని ఇక్కడ ఇంకా గుడారాలు కనిపిస్తున్నాయని ఈ విషయం ముఖ్యమంత్రికు తెలిస్తే మాపై కూడా చర్యలు తీసుకోవడానికి ఆయన వెనుకా డరన్నారు. ప్రస్తుతమున్న గుడారాల స్థానంలో పక్కా ఇళ్లు నిరి ర్మించుకోవాలని మీ ఇళ్లు మంజూరుచేసే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. అక్కడేవున్న గృహని ర్మాణశాఖ ఏఈను పిలిపించి అందరూ ఇళ్లు నిర్మించుకునేలా చూడాల్సిన బాధ్యత మీపైనే ఉందని సూచించారు.

భూమిపూజ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

## ప్లాస్టిక్ రహిత పట్టణముగా తీర్చిదిద్దేందుకు మన వంతు కృషి చేద్దాం

ధర్మవరం రూరల్, ఆగస్టు 22,ప్రభాతవార్త: ధర్మవరం పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ప్లాస్టిక్ సేకరన కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాసరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లా డుతూ విద్యాసంస్థల ద్వారా మూడు టన్నులు,సచివాలయాల ద్వారా నాలు గన్నర టన్నులు ప్లాస్టిక్ రావడం జరిగిందని తెలిపారు.ప్లాస్టిక్ రహిత పట్టణం గా తీర్చి దిద్దాల్సిన బాధ్యత అటు ప్రజలది,ఇటు అధికారులది అని తెలి పారు. అనంతరం మున్సిపల్ శాఖ వారు తలపెట్టిన నిర్మూలనలో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల సేకరణలో పలువు సేకరించిన ప్లాస్టిక్ వస్తువులను ఎమ్మెల్యే కేతిరెడ్డి దగ్గరుండి కొలతలు వేయించారు.ఈ కొలతలలో పట్టణంలోని శివానగర్‌కు చెందిన బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు అత్యధికంగా 1093 కేజిలు సేకరించి మొదటి బహుమతిగా 50 వేల రూపా యలు,రెండవ బహుమతిగా జీవన జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారికి 30 వేల రూపా యలు,ఆదేవిధంగా కొత్తకోటలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు తృతీయ బహుమతిగా 20 వేల రూపాయ లు,ఇక సచివాలయాల్లో దుర్గా నగర్ సచివాలయ ం-2 వారు మొదటి బహు మతిగా 50వేల రూపాయ లు,రెండవ బహు మతిగా ఎల్రి కేపురం సచివా లయం వారు 30 వేల రూపా యల ు,మూ డవ బహుమతిగా 11వ సచి వాలయం బోయ వీధి 20 వేల రూపాయల నగదును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదు గా అందు కున్నారు.ఈ కార్య కమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న,మున్సి పల్ చైర్మన్ కాకర్ల లక్ష్మి,వైస్ చైర్మన్లు వేముల జయరామి ెండ్డి,షేక్ శంషాద్ బేగం,కో- ఆప్షన్ మెం బర్లు, పట్టణ వార్డు కౌన్సి లర్లు,వార్డు ఇంచార్జ్‌లు, మున్సి పల్ మేనేజర్ ఆనంద్, టీపీఆర్వో సుబ్బరాయుడు,ఇంజనీరింగ్ విభాగం ఈఈ సత్యనా రాయణ,డిఈ వన్నూరు స్వామి,సానిటరి ఇన్స్పెక్టర్లు మహబూబ్ బాషా, సాం సన్, పార్థసారథి, నాలుగు డివిజన్ల మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే

## సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు ఆకర్షితులవుతున్నారు

### - ఏ గ్రామానికి వెళ్లినా.. పథకాలు భాగున్నాయంటున్నారు - ఈసారి టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు
### - భవిష్యత్‌కు గ్యారెటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సుత

రామగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

తాము ఏ గ్రామానికి వెళ్లినా.. టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలోని బిసి కాలనీతోపాటు కంచికుంట, కానగలకుంట గ్రామాల్లో ఆమె భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్తూ మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను రూపొందించిన కరపత్రాలను అందజేశారు. అలాగే గ్రామాల్లో సమస్యలు కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరి టాల సునీత మాట్లాడుతూ.. మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి ఇప్ప టికే అందరికీ అవగాహన వచ్చిందన్నారు. తాము పథకాలను వివరిస్తుంటే.. వాటి గురించి మాకు తెలుసని, చాలా బాగున్నాయని చెబుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని సునీత అన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉం చు కుని ఈ పథకాలను రూపొ ంది ంచారని, మేము అధికారం లోకి వచ్చాక కచ్చిత ంగా ప్రజల భవిష్య త్తుకు గ్యారెంటీగా తెలు దేశం పార్టీ ప్రభుత్వం ఉంటు ందన్నారు. కానీ వైసీపీ నాయ కులు మాత్రం తాము సంక్షేమ పథకాలు అం దరికీ అందించా మని, చెప్పుకు ంటు న్నారని వారి మాటలు నమ్మే పరిస్థి తుల్లో జనం లేరన్నారు. ఈ సారి టీడీపీ విజయాన్ని ఎవరూ ఆలేరన్నారు.

మాజీ మంత్రి పరిటాల సునీతను సన్మానిస్తున్న దృశ్యం

## నిర్ణీత గడువులోగా భూ సేకరణ చేపట్టాలి

### - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నిర్ణీత గడువులోగా భూసేకరణ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరే ట్‌లోని జాయింట్ కలెక్టర్ చాం బర్‌లో వివిధ ప్రాజెక్టులకు సంబ ంధించి భూసేకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలు జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఆర్‌అండ్‌బి, ఎపిఐఐపి, అహు డా, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల భవనా లకు భూములు కేటాయింపు విష యమై వేగవంతంగా భూసేకరణ చేపట్టాల న్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూసేకరణ చేపట్టాలని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుసూదన్, నిశాంత్‌రెడ్డి, రవీంద్ర, ఎపిఐఐసి జెడ్ఎం వరప్ర సాద్, హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటి కలెక్టర్ సుధారాణి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

## పట్టణ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కదిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

కదిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, పాత కేసుల ధ ర్యాప్తు స్టేషన్లఓ నిర్వహి స్తున్న కేసు డైరీ, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రాత్రిపూట గస్తీ పెంచి స్టేషన్ పరిధిలో జరిగ రెగ్యులర్స్ క్రైంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి స్థాయి నియంత్రణ చేపట్టాలని సూచించారు. మట్కా, జూదం, అక్రమ మద్యంపై నిరంతరం నిఘా ఉంచాలని అ సాం ఘీక కార్యకలాపాలు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిపై ఉపేక్షిం చకుండా చర్యలు తీసుకోవాలని సిఐని ఆదేశించారు. రహదారిపై రోడ్డు భద్రత చర్యలు చేపడుతూ, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో ప్రమాద హెచ్చరికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, బ్లాక్ స్పాట్‌లను గుర్తించాలని, రోడ్డు ప్రమా దాలపై ప్రజలకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యల ను సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డిఎస్‌పి శ్రీలత, పట్టణ సీఐ మధు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ

## చంద్రయాన్-3 శాస్త్రవేత్తల్లో శ్రీసత్యసాయి పూర్వవిద్యార్థిని

### శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ హర్షం

పుట్టపర్తి, ఆగస్టు 23, ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయిబాబా పూర్వపు విద్యార్థిణి ఇస్రో ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రయోగించబడిన చంద్రయాన్-3 ప్రయోగం నందు పాల్గొ ని తరించింది. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గాలతో ఆమె పంచుకున్న అమితానందం విశేష వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1995 -98 సంవత్సరాల్లో శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ (ఎస్ఎస్ఎస్ఐహెచ్ఎల్) అనంతపురం క్యాంపస్‌లో ఆమె ఫిజిక్స్ విద్యా భ్యాసం చేశారు. బాబా విద్యాలయంలో తాను అభ్యశించిన విద్య, దేశ కీర్తి ప్రతిష్టలు ఖ్యాతిని గడించే ఓ మహత్తర కార్యాలంలో తాను పాలు పంచుకో వడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. తనకు విద్యాబు ద్ధులు ప్రసాదించిన భగవాన్ సత్యసాయి బాబా వారిని అమితంగా ఆరాధించే ఆమె 2000వ సంవత్సరంలో బాబా తనకు స్వయంగా చీరను బహూకరిం చారని తెలిపారు. ప్రపంచానికే తలమానికం, భారత జాతి కీర్తి ప్రతిష్టలకు ఖ్యాతి గడించే తరుణం ఇటువంటి సమయంలో తన ఆరాధ్యదైవం బాబా ఆశీ స్సులు అవసరమని వేడుకోవడం జరిగిందన్నారు. బాబా వారు బహూకరి ంచి చీర వస్త్రాన్ని ధరించి పూజించి బుధవారం నాడు చంద్రయాన్-3 విజ యవంతం కావాలని ఆకాంక్షించి ఇస్రో పరిశోధనా కేంద్రంలో తన సహ చర శాస్త్రవేత్తల బృందంతో పాల్గొనడం జరిగిందన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞా నానికి దైవబలం కూడా తోడ వంతో ఈ రోజు భారత జా తి గర్వించదగ్గ అవకాశం అని ఆమె పేర్కొ న్నట్లు తెలి సింది. భారతీ యుల్లోనే కాక సత్య సాయి విద్యార్థులో సైతం ఉషశ్రీకాంత్ ఆదర్శంగా నిలు స్తుందని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్. జె. రత్నాకర్ అన్నారు. భగవాన్ సత్య సాయి బాబా భారతీయ సం స్కృతి, సాంప్రదాయాల గురించి ప్రపం చానికి చాటి చెప్పడం ప్రపంచ శాంతికై సత్యధర్మ శాంతి ప్రేమ అహింస అనే సద్గుణాలను మా న వాళిలో నింపి ఆయన ఆత్మ స్వరూపుడై విశ్వం అంతా వ్యాపించి ఉన్నాడని పేర్కొన్నారు. యావత్ సత్య సాయి భక్తులు చంద్రయాన్ 3 విజ యవంతం కావడం అందులో పూర్వపు సాయి విద్యార్థిని పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భగవాన్ సత్యసాయి బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ యర్ లర్నింగ్ అనంపతురం క్యాంపస్ పూర్వపు విద్యార్థినీ చంద్ర యాన్-3లో పాలు పంచుకున్న శాస్త్రవేత్తల్లో ఉష శ్రీకాంత్ ఉండడం విశేషం.

ఇస్రో చంద్రయాన్-3 ప్రయోగంలో పాలు పంచుకున్న ఉషశ్రీకాంత్ దృశ్యం

## కోతలు లేకుండా వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ అందించండి

### - విద్యుత్‌శాఖ ఎస్ఈను కోరిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

వ్యవసాయానికి కోతలు లేకుండా 9 గంటలు విద్యుత్ అందించాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు నిరంతరాయంగా విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన బుధవారం జిల్లా విద్యుత్‌శాఖ సూపరిండెంట్ ఇంజనీర్‌ను కోరారు. తన తల్లి అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విద్యుత్ కోతల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఫోన్‌లో సూచించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణ ంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించి శ్రీశైలం జలాశ యంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నా హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయించగలిగామ న్నారు. కాలువ నీటిపై ఆధార పడి పంటలు సాగుచేసే రైతుల సౌకర్యార్థం వ్యవసాయానికి నిరంతరాయంగా 9 గంట లపాటు విద్యుత్‌ను సరఫరా చేయడం ఇపుడు ఎంతో అవసరమన్నారు. దీంతో స్పందించిన అధికారులు వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు.